Regd. No. H. Nl. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 5-10-1979

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్ !
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టు జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 39

దీపావళి-తగ్గింపు
నిర్ణయించిన రెడిమేడ్ దుస్తులపై
10% నుండి 20% వరకు
19-10-79 వరకు
—రిబేటు యివ్వబడును—
విచ్చేయండి
భరణి టెక్స్‌టైల్స్
విజయా బ్యాంకి మేడమీద
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 444

# ప్రతిపక్షాల ప్రయత్నం బెడిసికొడ్తుందా?

రాష్ట్రంలో ప్రతిపక్షాలన్నిట్నీ ఒకే గాటకు తీసుకొచ్చి, లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్‌ను ఢీకొనాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు కలలు గంటున్నారు. మొన్న విజయవాడ పత్రికావిలేఖరులతో ఈమాట చెప్తూ

**మా రాజకీయ పరిశీలకుడు**

రాష్ట్రంలో ముక్కోణపు పోటీ నివారించడానికి తాను ప్రయత్నిస్తున్నానని; ఏ నియోజక వర్గంలో ఎవర్ని నిలబెడితే గెలవగలరనే ప్రాతిపదికపైన మాత్రమే అభ్యర్థులను నిర్ణయించాలనుకొంటున్నామని అన్నారు.

ముక్కోణపు పోటీలను నివారించడం వరకు వెంగళరావు కృతకృత్యులుకావచ్చు రాష్ట్రంలోని ప్రతిపక్షాల పరిస్థితి, నాయకుల ధోరణి గమనిస్తే అదేమంత కష్టసాధ్యం కాబోదని అనిపిస్తుంది. ఐతే క్రింది స్థాయిలో, కార్యకర్తల ఇబ్బందులు, వారి దైనందిన రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా, ఏ హైదరాబాదులోనో కూర్చొని నాయకులు ఒప్పందాలు కుదుర్చుకోవడం, కడకవి సత్ఫలితాలు నివ్వకపోవడమేకాక, బెడిసి కొట్టడం తరచు జరుగుతుండేదే కదా!

వెంగళరావుగారి పథకం కూడా ఆ విధంగానే బెడిసికొట్టవచ్చు. ఉదాహరణకు ఆయన సొంతజిల్లా ఖమ్మంనే తీసుకోండి. అక్కడ తన తమ్ముడు కొండలరావును ఓడించడానికి ప్రతిపక్షం తరఫున ఒకే అభ్యర్థిని పెట్టాలి మార్క్సిస్టులు ఆ స్థానంలో తమ అభ్యర్థి వుండడం ఖాయమని అప్పుడే ప్రకటించేశారు కూడా. మార్క్సిస్టు అభ్యర్థే ఖాయమవుతారనుకుంటే, మరి ఆ అభ్యర్థిని వెంగళ్రావు బలపరుస్తారా? వెంగళరావు బలపర్చవచ్చు; కానీ గ్రామాల్లోని కార్యకర్తలు అందుకు సుముఖులు కాగలరా? నిత్యం పోట్లాడుకొంటున్నవారు, ముఖాలు చూచుకోలేని స్థితిలో రాజకీయాలు నడుపుతున్నవారు, వెంగళ్రావుగారి కోరిక మేరకు, లేక ఆదేశానుసారం, ఒకటిలో ఒకటైపోయి, ఏదే దాంన్నీ విస్మరించి, ఎన్నికల రంగంలో పనిచేయగల్గుతారా? అది సంభవమేనా?

అట్లానే నరసారావుపేట నియోజకవర్గముంది. అక్కడ కాంగ్రెసు వారికి, కమ్యూనిస్టులకు అనాదిగా పోరాటం. మరి వారు ఏకంగా పోటీచేయడం జరిగేపనేనా?


కొన్ని ప్రాంతాల్లో జనతా కాంగ్రెసుల మధ్య వచ్చు గట్టి దగ్గుతుంటుంది. మరి కొన్ని చోట్ల కమ్యూనిస్టులకు జనతాకు మధ్య విద్వేషాలు పెచ్చరిల్లి వుంటాయి

—కొరవ 7 వ పేజీలో

లోక్‌సభ ఎన్నికల్లో ముక్కోణపు పోటీ నివారిస్తామంటున్నాడు వెంగళ్రావు. పైస్థాయిలో ఒప్పందం కుదిరినా, కార్యకర్తల్లో ఐక్యత కుదుర్తుందా? ఉప్పూనిప్పూగా ఉన్నవారు కలిసి పోటీచేయడం సంభవమా? తెగింపు ధోరణిలో చేస్తున్న ఈప్రయత్నంతో మొదటికే మోసంవస్తుందేమో చూడండి!

నెల్లూరు దర్గామిట్టలో మా నూతన నిర్మితమైన

ఆటోమొబైల్ వర్క్‌షాపు మరియు సర్వీస్ స్టేషన్




"వాస్తుపూజ"

ఈనెల 10 వ తేది బుధవారం ఉదయం 10-30 - 11-30 గంటలమధ్య జరుగును.

శ్రేయోభిలాషులు, ఖాతాదారులు విచ్చేసి, ఎప్పటిలాగే మమ్ము ప్రోత్సహించ ప్రార్థన.

యం. జి. బ్రదర్స్

ఆటోమొబైల్ ఇంజనీర్స్ మరియు డీలర్లు

నెల్లూరు

ఫోన్స్ : 306, 2252

Tel : AUTO SERVIS

డీలర్లు : టాటా డీజల్ వెహికల్స్, మేస్సీ ఫెర్గుసన్ ట్రాక్టర్స్, ఎన్‌ఫీల్డ్ మోటారుసైకిల్స్, అమ్‌కో బ్యాటరీలు.

డాక్టరు కె. మురళీధరన్, డి. తిమ్మారెడ్డి, జి. వెంకటరావు

# 'కుసుమ'

## మెట్టపొలాలకు అనుకూలం
## రెండవ పంటగా లాభదాయకం

నెల్లూరు జిల్లా 'కుసుమ' పైరు సాగుకు అనుకూలమైనది. కుసుమ గింజల్లో 25 నుంచి 30 శాతం నూనె వుంటుంది. ఇది వేరుశెనగ, నువ్వుల నూనెల కన్నా శ్రేష్టమైంది. రోగనిరోధక శక్తికూడా ఈ నూనెకు వున్న మరొక ప్రత్యేకత.

దీంట్లో ఎ, డి, కె, ఇ. విటమిన్లు, లినోలిక్ ఆసిడ్ వున్నాయి. కొన్ని మూత్ర సంబంధమైన వ్యాధులు, ఆస్మా వ్యాధి, ఎస్కిమో వంటి చర్మ వ్యాధులు రాకుండా నిరోధించే శక్తి ఈ నూనెకు వుంది. ఇంట్లో వచ్చుళ్లకు గిన్నెల్లకు కూడా దీని గింజలు ఉపయోగపడతాయి. చెక్కను పశువులకు, కోళ్లకు మేతగా కూడా వాడుకోవచ్చు.

ఇన్ని ఉపయోగాలున్న ఈ పంట సాగు దేశంలో చాలచోట్ల విస్తారంగా జరుగుతున్నా, నెల్లూరు జిల్లాకిది కొత్త.

### నేలలు

ఈ పంటను అన్ని రకాల నేలల్లో పండించవచ్చు. నీటిని బాగా నిల్వచేసు కోగల నల్లరేగడి భూములైతే మరీ అనుకూలం. తగినంత తేమ ఉన్న ఇసుక నేలల్లో, ఈ పైరును సాగుచేయువచ్చు. అయితే, ఆమ్లగుణాలు గల భూములలో మాత్రం దీనిని సాగుచేయకూడదు.

ఇది ప్రధానంగా వర్షాధారం పంట. మెట్ట ప్రాంతాలలో దీనిని శీతాకాలం




పంటగా పండిస్తున్నారు. ఖరీఫ్ తర్వాత రెండవ పంటగా కూడా వేసుకోవచ్చు. అయితే అక్టోబరు, నవంబరు నెల దీనిని వేయడానికి అత్యంత అనుకూలం.

### విత్తనం

ఇప్పుడు దేశంలో 7-13-3, A 300, N 62-87, N-7, వంటి రకాలు సాగు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు ఇటీవల S. F. 5, S. F. 11 అను అధిక దిగుబడి వంగడాలను సాగుకు విడుదల చేశారు.

భూమిని బాగా దున్నుకొని, విత్తనం మొలకెత్తే తేమ మాత్రం వుంచి, ఎకరానికి 4 నుంచి 6 కిలోల విత్తనాలను, రెండింటికి మధ్య 45 x 25 సెంటీమీటర్ల దూరం వుండేటట్లు, 4 లేక 5 సెంటీమీటర్ల లోతున గుచ్చాలి. విత్తడానికి ముందు కిలో విత్తనాలను 2.5 గ్రాముల అగ్రోసాన్ లేక సెరసాన్‌తో శుద్ధి చేయడం మంచిది.

దీని విత్తనం పై పొర గట్టిగా వుంటుంది. అందువల్ల తేమ పీల్చుకొని, మొలకెత్తడానికి ఆలస్యం అవుతుంది. కొన్ని సమయాల్లో తేమ ఆరిపోయి మొలక దెబ్బతినడం కూడా సంభవించవచ్చు. అందువల్ల విత్తనాన్ని 24 గంటలు నీటిలో గుచ్చడం మంచిది.

దీనిని మిశ్రమ పంటగా కూడా వేయవచ్చు. శనగలు, ఉలవ, జొన్నలతో పాటు దీనిని వేయడం మంచిది.

### సేద్యం

విత్తనాలు గుచ్చిన మూడు వారాల తర్వాత గొర్రులతోగాని, గుంటకతోగాని కలుపు తీయాలి: మూడువారాల తర్వాత మొక్కల తలలు త్రుంచితే చెట్లు బాగా విస్తరించి కాయలు ఎక్కువగా కాస్తాయి. తేలిక నేలల్లో ఒకటి, రెండు తడవలు నీరు కట్టే ఎక్కువ దిగుబడి వస్తుంది.

### ఎరువులు

దుక్కిలోగాని, విత్తనం వేసేటప్పుడు గాని, ఎకరానికి పదికిలోల నత్రజని, పది కిలోల భాస్వరం ఎరువులను మొక్కకు కొద్ది దూరంలో చల్లితే ప్రేత్యక బాగా తొడుగుతాయి.

—కొరవ 11 వ పేజీలో

# గ్రంథ సమీక్ష

## కాలవాహిని

[రచయిత : డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు. డెమ్మీ సైజులో 98 పుటలు. మూల్యం: ఆరు రూపాయలు. ప్రతులకు : ఆంధ్ర సారస్వత పరిషత్, 4-3-550/2, బొగ్గులకుంట, హైదరాబాద్ 500001.]

డా. బెజవాడ గోపాలరెడ్డిగారు సొంత కవితలు ప్రారంభించింది 1977 మే మాసంలోనే, కవితాపథంలోకి దాం ఆలస్యంగా వచ్చానన్నారు.

"గణాల మాత్రల సంగీతపు సొంపులు లేకుండ, అంత్యప్రాసాల వినోదాలు లేకుండ, నిషేధాలు పాటించక స్వేచ్ఛగ సాగింది కవిత. వచనకవిత్వమే అనుకోండి! భావానికి ప్రాధాన్యమిచ్చి స్వేచ్ఛగ వ్రాయడమే, వచనములో కవితాబీజాలు నాటి వన్నె తెచ్చడమే" వారి వుద్దేశమూ, ప్రయత్నమూ. అణగియుండిన కవిత ముందుకు వచ్చింది; భావాల విహంగము అక్షరాల్లోకి దిగింది.

అంతకు మునుపు వారు ప్రచురించినవి రవీంద్రకవీంద్రుని బెంగాలీ, ఇక్బాల్ మహాకవి ఉర్దూ రచనలకు అనువాదాలు మాత్రమే. గోపాలరెడ్డిగారు ఈ నాడు బహుళ ప్రచారంలోవున్న గద్యమందే సుందరసుకుమార భావాలను నిబంధించి వాటికి పద్యకాంతి సరికొత్తపేరుంచారు.

1978లో వారి స్వతంత్ర రచన "అమె" వెలువడి ఎనలేని కీర్తి నార్జించింది. బయట ఎండలు కాస్తున్నా, వడగాడ్పులు వీస్తున్నా వారికి లోపల శీతలస్మృతిధారలట! మే నెలకూ వారికి ఏదో లంకె.

"దేశ దాస్య విమోచన సమరములో వారి కోరి శిక్ష, మూడవశిక్ష మే మాసపు పేరి ఉద్యమంకాలములోనే వారివివాహము గూడ మేనెలలో సరిగా రవీంద్ర జయంతి నాడే. వారి కడపటి కొడుకు రవీంద్రనాథ్ ఇంగ్లండులోనే పుట్టినదీ మేలోనే. వారి ఉద్యోగపర్వ అంత్య అధ్యాయముగా ఉత్తర ప్రదేశ రాజ్యపాల పదవీ స్వీకారము జరిగినదీ మే మాసమ్ము ప్రథమదివసమందే."

రెడ్డిగారి జీవితం త్రివేణీ సంగమం. వారి జీవిత కాలమానంలో రెండు దశలు యశస్వంతంగా గడిచాయి. స్వరాజ్య సమరాంగణ ప్రవేశం, కారాగార నివాసం—ప్రథమ దశ.

"దేశ విముక్తికై కష్టాల వరించే ఉద్యమాలు, అహింసా సత్యసూత్రాల సత్యాగ్రహాలు, ఉప్పు చట్టాన్ని ధిక్కరించే గాంధీ దండి యాత్రలు—వనవాసాలకేగు రాముడు [అయోధ్యను వీడే దృశ్యాలకన్న రసవత్తర ఘట్టాలు ఏం మంది వీరసైనికులలో నేనూ ఒకడను; అదేనా సర్వోత్కృష్ట ఆనంద గర్వకారణము; నా జీవితానికి మకుటాయమానమైన సాహసాధ్యాయము" అంటారాయన.

రెండు దశాబ్దాలకు పైగా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఉత్తర ప్రదేశ గవర్నరుగా రాచరికం నెరపడం ద్వితీయ దశ.

"నా ఉద్యోగపర్వ అంత్య అధ్యాయముగ ఉత్తరప్రదేశ రాజ్యపాల పదవీ స్వీకారం చేశాను; తొమ్మిది విశ్వ విద్యాలయాలకు కులాధిపతిగ వ్యవహరించాను; ఆరువది రెండు మాసాలు లక్నోలో ఉండి రాజకీయాలకు సలాం పెట్టి క్షేమంగా ఇల్లు చేరాను". ఈ పంక్తులు చదివే వేళ బిల్హణ మహాకవి మన స్మృతిపథంలో తళుక్కున మెరుస్తాడు.

—కొరవ 11 వ పేజీలో

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంతలతో చెక్కుచెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ అదా అయినవి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు అస్‌బెస్టాస సిమెంట్ ఉత్పాదనలు

★ M/s బంగుబూరి గురవయ్య అండ్ కో: కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో., గూడ్సుషెడ్డు ఎదురుగా గూడూరు- నెల్లూరుజిల్లా.
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 2
★ M/s లక్ష్మీ బ్రదర్స్ కో: సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో; రైల్వే గేటుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా
★ M/s వాకివర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s దేవిశెట్టి వమ్మాళ్వార్ శెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు



# పల్లెపాడు పంచాయితీ చౌకడిపో లాలూచీ!

చౌకడిపోలంటూ వ్యక్తులను ఏర్పరిచారు: నిత్యజీవితావసర వస్తువులు సకలమూ ఆ డిపోల ద్వారా అమ్మించగలమన్నారు. కాని లైసెన్సులు పొందిన వారిలో ఎంతమంది డిపోలు ప్రారంభించారు? ఆ ప్రారంభింపబడిన డిపోలలో జీవితావసర వస్తువులు ఏమున్నాయి? అవి మార్కెట్ లో కంటే ఎంతమాత్రం 'చౌక' ధరలకు అమ్మబడుతున్నాయి? అని పరిశీలించుకుంటే, ఈ కార్యక్రమమంతా ఉత్త బూటకమని తేలుతుంది. ప్రచారానికి తప్ప ప్రజలకు వుపయోగపడలేదని తేలుతుంది.

చౌకడిపోలు పనిచేయడం లేదనుటకు ఒక సాదృశ్యం నెల్లూరు తాలూకా పల్లెపాడు. ఆ పంచాయతీ చౌకడిపోకు లైసెన్సు తీసుకున్నదట; ఎప్పుడు—జూలైలో, కాని ఈనాటి వరకు తెరువలేదు. ఎందుకు తెరువలేదు? పెట్టుబడి లేకనా? పంచాయతీకి పదివేల రూపాయల నిధి వున్నదట. అసలు రహస్యం ఏమిటంటే, గ్రామంలోని అంగళ్ల వారితో లాలూచీపడి ప్రారంభించలేదట. ఇది మేము చేస్తున్న ఆరోపణకాదు; ఆ గ్రామస్తులే చెప్తున్నమాట గ్రామంలోని అంగళ్ళలో, బొట్టు పోలిచిన ముడిబియ్యం, నాశిరకం కర్రిబియ్యం కిలో రెండు రూపాయల వంతున అమ్ముతున్నారట, చౌకడిపో పెడితే తక్కువధరకు వస్తాయి: అంగళ్ళకు పోయే వారేలేరు. అంగళ్ళ వ్యాపారం దెబ్బతినకుండా వుండడానికి, వ్యాపారస్తుల లాభార్జనకు అడ్డంలేకుండా వుండడానికి సర్పంచ్‌గారు చౌకడిపోను ప్రారంభించలేదని గ్రామస్తుల అనుమానం, ఆరోపణ. ఆ సర్పంచ్ ఎవరో కాదు: సి.పి.ఐ.కి చెందిన వేణాచలంగారట!

## జిల్లా వార్తలు

పల్లెపాడులో సన్నజనం ఎక్కువ, దాదాపు 600 కుటుంబాలవారు బియ్యం కొనుక్కొని తినేవారు అటువంటి గ్రామంలో, పేదప్రజలకోసం పుట్టిందనుకునే సి.పి.ఐ. నాయకుడు సర్పంచ్ గాన్నున్న గ్రామంలోనే ఈవిధంగా జరిగిందంటే, ఇతరుల సంగతి ఏమిటి?

అక్టోబరు, నవంబరు, డిసెంబరు గడ్డు నెలలు వ్యవసాయ కార్మికులకు పనులుండవు. బియ్యంధరా ఎక్కువ. అందువల్ల వెంటనే చౌకడిపోను ప్రారంభింపజేయవలసిందిగా ఆ గ్రామస్తులు కలెక్టరు గార్ని కోరుతున్నారు. పల్లెపాడులోనేకాదు, చౌకడిపోలు అవసరమైన గ్రామాలు చాల వున్నాయి. వాటన్నిటిలోకూడా డిపోలు తెరవడం అవసరం. జిల్లాలో ఎన్ని డిపోలకు లైసెన్సులిచ్చారు? ఎన్ని తెరువబడ్డాయి? తెరచినవి ఎట్లా పనిచేస్తున్నాయి? వీటినిగూర్చి కలెక్టరుగారు పరిశీలన జరిపించడం బాగుంటుంది.

### పొట్లపూడి రోడ్డు దుస్థితి

నరకతుల్యంగా వుంది ఈరోడ్డు దుస్థితి; దానిరూపం చూస్తే అదిపోయేది పొట్లపూడికి కాదు, పాపకూపానికా అనిపిస్తుంది. విలు కానిపల్లె వద్ద పంచెనకూలి నాలుగైదు సంవత్సరాలైంది రాతిమానులు అడ్డంగా వేసి గడ్డిగాదం మట్టిమన్ను దాని మొహాన కొట్టి భయంకరంగా దానిమీదనాకపోకలు సాగిస్తున్నారు. దున్నలు, రాళ్లు, పోవలసిన వంతెన అంత అందంగా వుంచే అనుకున్నవారులేరు; అడిగినవారు లేరు. పొట్లపూడి గ్రామస్తులకు స్వంతం తప్ప, పదిమందికి సంబంధించినపనులు పట్టవు అదికాక ఇటీవల ఆ గ్రామ స్వరూపమే క్రమంగా మారిపోతున్నది: అసలోళ్లు తగ్గిపోతున్నారు, ఆ స్థానాలను అల్లుళ్లు ఆక్రమిస్తున్నారు అంటే గ్రామంలో 'గెస్టు' వాసులసంఖ్య పెరిగిపోతున్నది అందువల్ల గ్రామ విషయాల్లో శ్రద్ధ తగ్గుతున్నదా అని ఆ గ్రామస్తులోకరి సంశయం. ఉన్న అసలు నివాసి గ్రామస్తులు ఏమి చేస్తున్నారు అని ప్రశ్నిస్తే ఏమి జవాబు చెప్తారు?

—కొరవ 10 వ పేజీలో

# వచ్చే సంవత్సరం జిల్లాలో మెడికల్ కాలేజి!

గాంధీజయంతినాడు రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 'సిరికిం జెప్పడన్నట్లు' ఉన్నట్టుండి వచ్చి గూడూరు, నెల్లూరుల్లోని 'మురికివాడ'ల్లో పాదయాత్రచేసి హడావుడిగా వెళ్ళిపోయారు. మంత్రుల పాదయాత్రలను పట్టి ఎన్నికలు వచ్చినట్లని మంత్రులు కాలేకపోయిన కొందరు మాజీ మంత్రులు విమర్శించడం కద్దు. మొత్తానికి పాపం మంత్రులు ఏదిచేసినా, ఏదీ చేయకపోయినా బెడదే అయిపోతూంది. వరే జనార్దనరెడ్డిగారికిమాత్రం ఈ పాదయాత్ర ఉద్దేశం మంత్రిత్వంతో వచ్చిందికాదు. ఆయన మంత్రి కాకమునుపు, పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడే గూడూరు తాలూకాలో విస్తృతంగా పాదయాత్రచేసి, పేద సాదలను పరామర్శించిన సందర్భాలున్నాయి.

జనార్దనరెడ్డిగారిది పట్టి కంటితుడుపు పాదయాత్రకాదు పొరిశుద్ధికి, మురికివాడలకు ఉపకరించిన పాదయాత్ర. ఆ సాయంకాలం గూడూరులో హరిజన గిరిజనాది పేదసాదలు నివసించే రాజీపేట, హరిజన అరుంధతీయ వాడలు, బంగిసాహెబ్ పేటలను మంత్రి చూశారు, రాణీపేటకు 2 లక్షలతో కాలువలు, వీధి దీపాలు, మరుగుదొడ్ల పథకాన్ని ఆయన ప్రారంభించారు. అధికారులు హుషారుగా పనిచేసివుంటే, ఆనాటికి అన్ని కాలువల్లో నీరు వచ్చివుండేది. దీపాలన్నీ వెలిగుండేవి మన గూడూరు మునిసిపాలిటీ అలసత్వం, అనర్హతకు వాసి కెక్కుతూంది.

> రెవిన్యూ మంత్రి
> జనార్దనరెడ్డి
> పాదయాత్ర

గూడూరు రైతుపెద్ద స్వర్గీయ బొమ్మిరెడ్డి రవణారెడ్డి పేరట ఆయన కుమారుడు, అసిస్టెంట్ ఇంజినీరు శ్రీ వెంకటసుబ్బారెడ్డి 15 వేలతో బంగిసాహెబ్ పేటలో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను; డాక్టర్ సి. ఆర్. రెడ్డి సోదరులు 60 వేలు వెచ్చించి అప్‌గ్రేడ్ చేయించిన చిల్లకూరు శేషమ్మ మునిసిపల్ హైస్కూలును శ్రీ

—కొరవ 12 వ పేజీలో


శుభం

మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన
మా మార్గదర్శి, శ్రేయోభిలాషి

# శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి

తాళ్ళపూడి



తే 4-10-79 ది తృతీయవర్ధంతి
సందర్భమున ఆయన పవిత్రాత్మకు
శ్రద్ధాంజలులు ఘటిస్తున్నాము.

—బంధుమిత్రులు.

# గాడిద హీరో అట- ఏమి దౌర్భాగ్యమండీ!

నెల్లూరు తాలూకా, పాపిరెడ్డిపాళెంలో పోయినెల 20వ తేదీ నుంచి 'పంచకళ్యాణి' చిత్రం షూటింగు జరుగుతున్నది. తమిళంలో ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. అందువల్ల దాన్ని తెలుగులోకి అప్పటంగా దించేస్తున్నారు. అదటుంచండి.

దీంట్లో చంద్రమోహన్, నాగభూషణం, నూతనప్రసాద్ రాళ్ళపల్లి, రాజలక్ష్మి, రమాప్రభ వగైరాలంతా నటిస్తున్నారు.

విచిత్రమేమిటంటే, ఈ చిత్రంలో ప్రాధాన్యంగల పాత్ర, ఈ నటులలో ఎవరికీ లేదు, ఆమాటకొస్తే, ఏ నటుడికీ లేదు. దీని హీరో ఎవరో తెలుసా- గాడిద; అబద్ధం కాదు, అతిశయోక్తి అంతకన్నకాదు, అప్పమైనగాడిదే, నాలుగుకాళ్ళ జంతువే దీంట్లో హీరో.

ఎట్లా వచ్చిందో, ఎవరు తెచ్చారోగాని, ఈ జబ్బు, తెలుగు చిత్రపరిశ్రమనంతట్నీ. మహమ్మారిలాగా పట్టి పీడిస్తున్నది.

ఒకప్పుడు విఠలాచార్య, రాక్షసి జల్లుల్ని, దెయ్యాల్ని పెట్టి చిత్రాలు తీసేవారు కాని, పాపం అతనెప్పుడూ వాటిని హీరోలుగా, హీరోయిన్లుగా చేయలేదు. బీభత్స, భయానక దృశ్యాల- అదీ జానపదాల్లో- తీయడానికే వాటిని వాడుకునే వారు. జానపదమంటేనే, ఈ రోజుల్లో అభూతకల్పన; అవాస్తవికం. అందువల్ల వాటికి ఈ జంతువుల దృశ్యాలు ఏమంత అసహజమైనవికావు.

ఇప్పుడొచ్చిన చిక్కేమిటంటే, అత్యంత ఆధునికమైన ప్రపంచంకన్పించే చిత్రాలలో కూడా ఈ జంతువుల సర్కస్ ఫీట్లను చూపించడం; దానివల్ల ఆ చిత్రం సాంఘికమో, జానపదమో అర్థంకాక ప్రేక్షకుడు తికమక పడిపోవడం.

చిన్నప్పదేవర్ తమిళంలో, ఈ ఫీట్లు చేస్తుండేవారు, పొట్టేలుపున్నమ్మ ద్వారా తెలుగులోకి కూడా దూరారు. అది విజయ ఢంకా మోగించకపోయినా, బాగానే ఆడింది.

బహుశ అంతకుముందే అనుకొంటాను, నోములో ఒక పామును పెట్టారు. అదీ బాగా ఆడింది. ఈ మధ్య శ్రీరామబంటు తీశారు. దాంట్లో కోతిపిల్లతో కోతిచేష్టలు చేసి, చేయించారు. అదీ విజయవంతమైంది. మళ్ళీ అదే కోతితో మన పూరి మారుతి తీస్తున్నారు. కుక్కలతో సినిమాలు తీయడం మనకి మొదటనుంచి వున్న సాంప్రదాయమే.

## సినిమా

క్రైం, థ్రిల్లర్‌లలో, జానపదాలలో హీరోచేత పులి, లేదా సింహాలతో పోరాటం జరిపించడమూ మనకు అలవాటే. ఎద్దులతో కూడా చిత్రాలు వచ్చాయి. అడవిరాముడువంటి చిత్రాలలో ఏనుగులు నటించాయి. గోమాలక్ష్మి, చాలా చిత్రాలలో కన్నుల పండువ చేసింది. గుర్రం సరేసరి!

ఇంచుమించు, ప్రజలకు బాగా సంబంధంవున్న అన్ని జంతువులూ, తెరమీద కన్పించాయి.

అయితే వీటన్నిటినీ మించింది, నిత్యం ప్రజలలో నోళ్లలో నానేది- గాడిద. దీన్ని మన పరిశ్రమ పూర్తిగా విస్మరించింది; తీరని అన్యాయం చేసింది.

ఈ కొరత తీర్చడానికి 'పంచకళ్యాణి' నిర్మాతలు పూనుకోవడం నిజంగా హర్షదాయకం. వారిని అభినందించి తీరాలి.

అయితే ఒక్కటే బాధ! ఇంత రావు, ఒడ్డు, పొడుగువున్న పరిశ్రమలో నటులు నటీమణులు వెనుకపడిపోయి, జంతువులు, వారి స్థానాన్ని దురాక్రమించుకోవడం, పరిశ్రమకు చివరకు జంతువులు, అడవులు మాత్రమే, మిగలడం బాధాకరం.

## ఎం. ఆర్. రాధ మృతి

రక్తకన్నీరు నాటకం ద్వారా సంచలనం సృష్టించిన నటుడు ఎం. ఆర్. రాధ సెప్టెంబరు 17 తేదీ తిరుచినాపల్లిలో చనిపోయారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

తమిళ సినిమా రంగంలో కూడా ఆయన సాటిలేని నటుడుగా చలామణి అయ్యాడు. ద్రవిడ కజగం ద్వారా ఆయన రాజకీయాలలోనూ పనిచేశారు.

## క్లుప్తంగా.

నిరుద్యోగ సమస్య మీద ఏ.ఎం.డి. సిండికేట్ వారు 'వీధి దీపాలు' పేరిట ఒక ప్రయోగాత్మక చిత్రం తీస్తున్నారు- రంగస్థల నటులను తీసుకొంటారట-

• • •

కాల్లూరి రామేశ్వరి సోదరి డాక్టర్ కాళ్ళూరి కృష్ణకుమారి కూడా సినీ రంగప్రవేశం చేస్తున్నది- నవత అర్జునరావు నిర్మిస్తున్న ఐదవ చిత్రంలో ఆమె కథానాయిక-

ం ం ం

నాగేశ్వరరావు దృష్టి చిత్ర నిర్మాణం వైపుకు మళ్ళుతున్నది- ఆయన సమర్పిస్తున్న 'బుచ్చిబాబు' చిత్రం సెప్టెంబరు 20 తేదీ అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభించారు- అక్కినేని కూడా నటిస్తున్న ఈ చిత్రంలో జయప్రద నాయిక- దాసరి దర్శకుడు- ★



దశరా బొమ్మల కొలువుకాదు, వాసిరాజు ప్రకాశం 'బొమ్మలకొలువు'లో చంద్రమోహన్, బొమ్మలకొలువు.

## ఒరిస్సా వికలాంగురాలికి సంగీతంలో ప్రథమబహుమతి

ఎ. ఎస్. ఆర్. కల్చరల్ అసోసియేషన్‌వారు నెల్లూరులో సెప్టెంబరు 20 తేదీ అక్కినేని నాగేశ్వరరావు జన్మదినోత్సవాన్ని ఆడంబరంగా జరిపారు. జి.కాం, అధ్యక్షుడు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సినీ సంగీత దర్శకుడు శ్రీ కె. వి. రాఘవులును శ్రీ జి. మందరరామరెడ్డి సన్మానించారు. ఆమెచ్యూర్ గాయనీగాయకులు సినిమా పాటల పిచ్చితో పొద్దుగడపడం కాకుండా, శాస్త్రీయ సంగీత పరిజ్ఞానం నేర్చుకోవాలని రాఘవులు గారన్నారు. సినీ దెవరు!

సినీనటుడు కె. వి. చలం కూడా సభలో మాట్లాడారు. నటి విజయలలిత సుపొద్దున జరిగిన పాటలపోటీలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు, సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. వీరాస్వామి స్వాగతం, కార్యదర్శి శ్రీ హెచ్. వెంకయ్య వందనాలు చెప్పారు.

పాటల పోటీలో పురుషులలో ఎస్. కె. రసూల్, బి పట్టాభిరామశర్మ, డి.

_కొరవ 11వ పేజీలో


మాకు మిత్రుడు, మా శ్రేయోభిలాషి

జెట్టి కృష్ణారెడ్డిగారిచే నిర్మితమైన

★

# లక్ష్మీ థియేటరు

రేగుంటపాడు

★

1-10-79న ప్రారంభమైన సందర్భమున

హృదయపూర్వక ఆశీస్సులతో

## శ్రీ వెంకటరమణ ఫిలింస్

కాపువీధి -::- నెల్లూరు

ప్రస్తుతం విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న

— మా చిత్రములు —

★ చెయ్యెత్తి జైకొట్టు ★ గంధర్వకన్య

— త్వరలో రాబోవు మా చిత్రములు —

★ ముత్తయిదువ ★ అమ్మ ఎవరికైనా అమ్మ

★ బొమ్మలకొలువు ★ పరోపకారిపాపన్న






టింకూ లాంటి బాబు మీకూ వుంటే రీగల్ కావలసిందేమరి!

ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు.

# పాదయాత్ర

(2వ పేజీ తరువాయి)

జనార్దనరెడ్డి ప్రారంభించారు.

పాదయాత్ర ప్రారంభోత్సవం తర్వాత హైస్కూలు ఆవరణలో శ్రీ ఎ. వి. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సభలో గూడూరు మునిసిపాలిటీని శ్రీ జనార్దనరెడ్డి తీవ్రంగా మందలించారు. మురికి వాడల అభివృద్ధికి ప్రభుత్వం నాలుగున్నర లక్షలు మంజూరు చేసింది. కమీషనర్ ఏమిచేస్తున్నారో, ఆ మొత్తం ఇంతదాకా ఖర్చుచేయలేదు. 16 రోజుల్లో ఆ అభివృద్ధిపనులు పూర్తి చేయకపోతే కమిషనర్ మీద చర్య తీసుకొంటామన్నారు మంత్రి. ఆమొత్తం ఖర్చుచేస్తే మరొక ఐదు లక్షలిస్తామని కూడా అన్నారు.

విద్యానగర్లో మరొక నెలరోజుల్లో ఇంజనీరింగ్ కాలేజి ప్రారంభం కాబోతుందని అంటూ, శ్రీ జనార్దనరెడ్డి జిల్లాకు మెడికల్ కాలేజి అవసరమని: దాన్నికూడా పై సంవత్సరం సాధించుకోగలమనే విశ్వాసం తనకుందని అన్నారు. అది సాధిస్తే నెల్లూరు జిల్లాచరిత్రలో జనార్దనరెడ్డిపేరు శాశ్వతంగానేకాదు, అద్వితీయంగాకూడా ఉంటుంది. డాక్టర్ ఎ. ఆర్. రెడ్డి హైస్కూలుకొక గోడగడియారం బహూకరించారు.

దీని తర్వాత బస్టాండులో గూడూరు-విదూరు బస్సును మంత్రి రిబ్బను కత్తిరించారు. ఆ బస్సు ఇప్పుడు జనుగుమల్లి నుంచి గూడూరుదాకా వస్తుంది. దాన్ని విదూరుదాకా పొడిగించారు, అక్కడున్నుంచి బస్సుయాత్ర మొదలైంది. మంత్రి తనబృందంతో ఆ బస్సులోనే విదూరుదాకా ప్రయాణించారు. విదూరు గేటులో మన్నెమాల రామచంద్రారెడ్డి, రాధాకృష్ణారెడ్డిగారలు ఘనంగా స్వాగతించారు, తర్వాత జరిగిన సభను రాపూరు ఎమ్మెల్యే శ్రీ నుప్పల వెంకటరత్నం నాయుడు అధ్యక్షించారు. శ్రీ జనార్దనరెడ్డి ఉపన్యసిస్తూ విదూరు, లక్ష్మీనరసాపురం, కాగితాలపూరు గ్రామాలను ట్రంకురోడ్డుతో కలిపే రింగ్‌రోడ్డును త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. గ్రామస్థులు కొంత విరాళమిస్తే విదూరుకు మంచినీటి పథకం కూడా మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే శ్రీ పి. వి. శేషారెడ్డికూడా మాట్లాడారు.


తర్వాత బాగా పొద్దుపోయి నెల్లూరు చేరారు. నెల్లూరులో ఏర్పులరేవు సంగం, తుమ్మలగుంట సంగం, మూలపేట సంగం ప్రాంతాల్లో పాదయాత్ర- అంతా అర్ధగంటలో ముగిసింది. ఆనకట్టన్నీ దురాక్రమణలు, బైపాస్‌రోడ్డు వస్తేగనక ఈ కాలవలన్నీ ఆక్రమణలేకుండా పోతాయి.

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ హుషారైన వారు. పాదయాత్రను ముందే పసిగట్టినట్లున్నారు. ఆ మురికివాడలను ట్యూబ్‌లైట్లతో శోభచేసి పెట్టారు. ఈ మురికి వాడల అభివృద్ధికి పది లక్షలైనా ఇస్తామని మంత్రి అన్నారు. అంతటితో గాంధీ జయంతి పాదయాత్ర ముగిసింది. ★


# మీ పొలాలకు సాటిలేని పోషణ యివ్వండి...
# గ్రోమోర్ 28-28-0 వాడండి





## గ్రోమోర్ 28-28-0

- గ్రోమోర్ 28-28-0 లో నత్రజని, ఫాస్ఫేటు ఎక్కువగాను, సమపాళ్ళలోను వున్నందువల్ల, అది అన్ని పైర్లకు శ్రేష్ఠమైన ఎరువు.
- గ్రోమోర్ 28-28-0 లో గల నత్రజని వృధా కాకుండా, పైర్లకు పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది.
- గ్రోమోర్ 28-28-0 లో అధికంగా వున్న నాణ్యమైన ఫాస్ఫేటు, మొక్కలకు తొలిదశలో అత్యవసరమైన ఆది బలాన్ని చేకూర్చుతుంది. పీడల తాకిడిని తట్టుకొనే శక్తిని కూడ ఇస్తుంది.
- గ్రోమోర్ 28-28-0 లోని ఫాస్ఫేటు నీటిలో కరిగే రూపంలో వున్నందువల్ల వ్రేళ్ళకు సులభంగా అందుబాటులో వుంటుంది.
- ప్రపంచంలో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున తయారు చేయబడిన 28-28-0 ఎరువు : గ్రోమోర్ 28-28-0.






## మొట్టమొదటిది, సాటిలేనిది–
## గ్రోమోర్ 28-28-0

coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాదు-500003

FDS. CFL. 787 TEL-AP


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)